AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: saipvrao246@gmail.com

**Cir.No.01/2023/SP/TS** **Date: 04-01-2023**

## అఖిల భారత శ్రీ సత్యసాయి సేవా సంస్థలు – నిత్య నారాయణ సేవ
## ప్రతి నిత్యం కుటుంబం తరపున ఒకరికి నారాయణ సేవ

ఆత్మీయ జిల్లా మరియు కార్యనిర్వాహక అధ్యక్షులకు
ప్రేమపూర్వక సాయిరాం.

నిరాకార నిర్గుణ పరబ్రహ్మ సగుణ సాకార రూపుడై భగవాన్ శ్రీ సత్యసాయి బాబాగా అవతరించి, మానవళికి ప్రేమతో అందించిన దివ్య బోధలను (ముఖ్యంగా శ్రీవారి శత జయంతి వేడుకలలో భాగంగా) అత్యంత ఉత్సాహంతో, ప్రేమతో, భక్తి శ్రద్ధలతో, కృతజ్ఞతా పూర్వకముగా అందరం ఆచరించి స్వీయ పరివర్తన ద్వారా ఆనందాన్ని అనుభవించడమే కాక, లోకానికి ఆదర్శాన్ని అదించవలసి ఉన్నది.

శ్రీ సత్యసాయి సేవా సంస్థల అఖిల భారత అధ్యక్షులు శ్రీ నిమీశ్ పాండ్య గారు ఆదేశించిన ముఖ్య కార్యక్రమములలో ప్రతి కుటుంబం నుండి ప్రతి నిత్యం అర్హులైన ఒకరికి నారాయణ సేవ.

### నిత్య నారాయణ సేవ విధి విధానములు :

1) ఆదివారం, 8 జనవరి 2023 నాడు లాంఛనంగా సేవను ప్రారంభించి, క్రమము తప్పకుండా ప్రతి నిత్యం నిర్వహించుట.
2) ఆదివారం 8 వ తేదీ నగరసంకీర్తనలో లేదా ఉదయం ఇంటివద్ద పూజలో స్వామివారిని అందరం మనస్ఫూర్తిగా ప్రార్థించి, ప్రతి నిత్యం నారాయణ సేవను నిర్వహించే భాగ్యాన్ని ఇమ్మని ప్రార్థించుట.
3) ఇంటిలో నలుగురు వ్యక్తులు ఉంటే, భగవంతుని (స్వామి వారిని) ఐదవ వ్యక్తిగా భావించి, ప్రతి నిత్యం ఐదుగురికి భోజనం తయారు చేసి, అర్హులైన ఒక నారాయణునికి భోజనం అందించుట.
4) 8 వ తేదీ ఆదివారం రాష్ట్ర బాధ్యులు, జిల్లా బాధ్యులు, సమితి, భజన మండలి బాధ్యులు, సేవాదళ్ సభ్యులు తమ తమ గృహములలో నిత్య నారాయణ సేవను మధ్యాహ్నం ప్రారంభించి, నిత్యం కొనసాగించుట.

5) ఇట్టి సేవను మనస్ఫూర్తిగా అంగీకరించి, పాల్గొనే మిత్రులకు, బంధువులకు తెలియపరచి వారు కూడా నిత్య నారాయణ సేవలో పాల్గొనేలా ప్రోత్సహించుట.

6) ప్రతి నిత్యం నారాయణ సేవ పూర్తి కాగానే వ్యక్తి గతంగా ఈ క్రింది గూగుల్ ఫామ్ పూర్తి చేయగలరు. ఇదే ఫామ్ నారాయణ సేవ చేసిన ప్రతి నిత్యం పూర్తి చేయాలి.

https://forms.gle/Ci5YovpG3moWEt6x7

రాష్ట్ర, జిల్లా సేవా విభాగ, ఆధ్యాత్మిక విభాగ సమన్వయకర్తలు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధవహించాలని సూచన. ఇప్పటికే దేశవ్యాప్తంగా వేలాది మంది భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్న ఈ మహత్తర సేవలో అందరం భాగస్వాములం అయి, శ్రీవారి అనుగ్రహానికి పాత్రులం అవుదాం.

ప్రేమతో,

సదా సాయి సేవలో,

పి.వెంకట్రావు